


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 17 జూన్ 2025 5 పేజీలు



# అంధకారంలో నిజాంసాగర్ ప్రాజెక్టు

## - పట్టించుకోని అధికారులు

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టుపై గత ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా లేక అంధకారం నెలకొంది. ఈ నెల 12న సాయంత్రం ఉరుములు మెరుపులతో వర్షం కురిసినప్పుడు ట్రాన్స్ఫార్మర్ చెడిపోయిందని ప్రాజెక్టుపై విధులు నిర్వహించే సిబ్బంది తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో గురువారం సాయంత్రం నుండి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బాగు చేయించకపోవడంతో ప్రాజెక్టుపై గుల్గాస్తు వద్ద, 12 గేట్ల వద్ద అంధకారం నెలకొంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు నిరందించే నిజాంసాగర్ ప్రాజెక్టు గురించి పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకే తలమానికంగా ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టుపై అధికారుల పర్యవేక్షణ లోపించిందని మండల ప్రజలు, పర్యాటకులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో గులస్తు వద్ద ప్రాజెక్టు పై రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బ ంది చీకట్లోనే విధులు నిర్వహిస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యవేక్షించే నీటిపారుదల శాఖ అధికారులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిన విషయం తెలిసినప్పటికీ తెలియనట్లు వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం. ఇప్పటి॰కైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిజాంసాగర్ ప్రాజెక్టు పై గుల్గస్తు సమీపంలో చెడి పోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను బాగు చేయించేలా చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్టు పై వెలుగులు వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.





# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మంది రంలో ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా పెంచల మంజూరు తదితర అంశాలపై అర్జీలు ఈరోజు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 135 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, కామారెడ్డి ఆర్ డి ఓ వీణ అలాగే జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# తండ్రిని హతమార్చిన కూతురు..

## - ఫాదర్స్‌డే మరుసటి రోజే విషాదం..

**సూర్య- నవీపేట్:**

కనిపెంచిన తండ్రి త్యాగాలను, ప్రేమను గుర్తించడానికి జరుపుకునే పితృ దినోత్సవం మరుసటి రోజే ఒక కూతురు రోకలి దుడ్డుతో తలపై బాది తండ్రి చావును పితృ దినోత్సవం కానుకగా మర్చిపోలేని బహుమతి అందజేసింది. వివరాల్లోకి వెళ్తే. మండలంలో గల ధర్మారం గ్రామానికి చెందిన పల్లపు నర్సయ్య(54) సోమవారం మధ్యాహ్నం ఇంట్లో నిద్రిస్తుండగా చిన్న కూతురైన తాళ్ల కొత్తపేటకు చెందిన మక్కల వర్షిని ఏ మమత ఇంట్లో ఉన్న రోకలి దుడ్డుతో తండ్రి తలపై బాధడంతో అక్కడికక్కడే మృతి చెంది రక్తపు మడుగులో పడి ఉన్నాడు. అంతకు ముందు మృతుడి భార్య, పెద్ద కూతురు మృతుడితో గొడవపడి వేరే గ్రామానికి వెళ్లినట్టు తెలిసింది. మృతుడి అన్న కుమారుడు గంగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఘటన స్థలానికి ఏసిపి రాజా వెంకటరెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్ కుమార్ చేరుకొని వివరాలను సేకరించి నిందితురాలని విచారిస్తున్నట్లు తెలిసింది. హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

మండలంలోని ఆత్మకూర్, నాగిరెడ్డి పేట,మాల్తుమ్మెద గ్రామాలలో గల రైతు వేదికలలో రైతు నేస్తం కార్య క్రమంలో నిర్వహించడం జరిగి ంది.రైతు నేస్తం కార్యక్ర మంలో భాగంగా రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లకు అనుసంధానం చేయబడే కార్యక్రమం ప్రత్యక్షప్ర సారం చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ముఖా ముఖి నిర్వహించారు.రైతులు వ్యవసాయంలో తమ అనుభవాలను,అభిప్రాయాలను పంచుకున్నారు.వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ అనుసంధానం ద్వారా రైతు వేదికలలో ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది.కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ ఎంపిడిఓ ప్రభాకర్ చారి, మాల్తుమ్మెద సీడ్ ఫాం ఏడిఏ ఇంద్రసేన,ఏవో సాయి కిరణ్, ఏఈఓలు ప్రశాంత్,దివ్య, ప్రతిభ,రైతులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ జిల్లా పాలన అధికారి ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ టి. వినాయ కృష్ణారెడ్డి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ. వీ. ఎన్. భారతలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాలా సముదాయ భావనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగాతులపై, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఇరువురు కొద్ది సేపు చర్చించారు.



# జాతీయ రహదారిపై గ్రామస్తుల నిరసన

- దాడికి నిరసనగా జాతీయ రహదారిపై రాస్తారోకో
- పోలీసులపై గ్రామస్థుల తీవ్ర విమర్శలు
- న్యాయం కోసం గ్రామ కుల సంఘాల పట్టు
- పోలీసుల హామీతో తాత్కాలికంగా నిరసనలకు బ్రేక్
- కార్బన్ సర్చ్ నిర్వహించాలని గ్రామస్థుల డిమాండ్



**సూర్య మోర్తాడ్**

గ్రామంలో జరిగిన అమానుష దాడి విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తూ, మోర్తాడ్ గ్రామస్తులు జాతీయ రహదారిపై సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. రెండు గంటల పాటు రోడ్డుపైనే కదలకుండా కూర్చుని పోవడంతో, రోడ్డుకు ఇరువైపులా భారీ ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. పోలీస్ అధికారులు గ్రామస్తులను శాంతింప చేయడానికి అన్ని ప్రయత్నాలు చేసిన, జరిగిన దాడి విషయంలో స్పష్టమైన వైఖరిని చెప్పేవరకు కదలమంటూ భీష్మించుక కూర్చున్నారు. నాలుగు రోజుల క్రితం గ్రామానికి చెందిన రొయ్యల సురేష్ అనే వ్యక్తిపై ఒక వర్గానికి చెందిన 40 మంది దాడి చేశారని, పోలీసులు మాత్రం కేవలం ఆరుగురు పైనా కేసు నమోదు చేసి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ గ్రామస్తుల ఆరోపించారు. జిల్లా ప్రజా ప్రతినిధులు కొందరు ఈ విషయంలో పోలీసులను బహాటంగానే విమర్శించిన నేపథ్యంలో దానికి గ్రామస్తుల దీక్ష తోడైంది. భారీ సంఖ్యలో మోర్తాడ్ గ్రామం నుండి తరలివచ్చిన గ్రామస్తులు జాతీయ రహదారిపై బైఠాయించి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

భీంగల్,ఆర్మూర్, సిఐ లతోపాటు చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లో ఎస్ఐలు కూడా అక్కడికి చేరుకున్నారు. పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించిన అధికారులు, గ్రామస్తులను శాంతింప చేయడానికి ప్రయత్నాలు చేశారు. అయితే మిగిలిన 36 మందిని అరెస్ట్ చేయాల్సిందేనని, ఆరుగురిని మాత్రమే అరెస్ట్ చేసి మిగతా వారిని వదిలేయడంలో ఏవైనా రాజకీయ ఒత్తిడిలు ఉన్నాయా అంటూ పోలీసులను నిలదీశారు. ఎవరెవరో ఎక్కడి నుండో వచ్చి గ్రామంలో దాడులు నిర్వహిస్తూ, ఉంటే మీరేం చేస్తున్నారు అంటూ ప్రశ్నించారు. అరెస్టు విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చేవరకు కదిలేది లేదంటూ గ్రామస్తులు పట్టుబట్టడంతో 24 గంటల వ్యవధిలోగా అందరిని అరెస్ట్ చేస్తామని, పోలీస్ అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు నిరసన దీక్ష విరమించారు.

**- కార్బన్ సెర్చ్ చేపట్టండి**

ఇదిలా ఉండగా మూడు రోజుల్లో పోలీసు అధికారులు కార్బన్ సెర్చ్ చేపట్టాలని కోరారు. కొత్త కొత్త వ్యక్తులు ఎక్కడి నుండో వచ్చి ఇలాంటి సంఘటనకు పాల్పడుతుండడంతో ప్రజల్లో భయాందోళన పరిస్థితులు కనిపిస్తున్నాయని, గ్రామ పెద్దలు పోలీసుల దృష్టి కి తీసుకువచ్చారు. అందువల్ల పోలీస్ బలగాలని మోహరించి గ్రామంలో పూర్తిస్థాయిలో కార్బన్ సెర్చ్ చేపట్టాలని, చాలా విషయాలు వెలుగులోకి వస్తాయని గ్రామస్తులు పోలీసులకు స్పష్టం చేశారు. ఈ విషయమై పోలీసులతో కోరగా త్వరలోనే కార్బన్ సెర్చ్ చేపడతామని, అధికారులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

**- అర్ధరాత్రులు రోడ్లపై హంగామా ఏంటి**

ఇంతే కాకుండా గ్రామంలో అర్ధరాత్రి దాటిన కూడా చాలామంది యువకులు వాహనాలతో రోడ్లపై తిరుగుతూన్నారని తెలిపారు. గ్రామంలో అక్కడక్కడ బైఠాయించి సమయం గడుపుతున్నారని, ఏదైనా అత్యవసర పని పడి బయటకు వచ్చే ప్రజలకు రోడ్ల పై కూర్చునే వారి ముందు నుండి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు ఉన్నాయని, గ్రామస్తులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. పోలీస్ శాఖ రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించకపోవడం వల్లే సదరు యువకులకు ఆడింది ఆట పాడింది పాటగా మారిందన్నారు. కచ్చితంగా ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించి గ్రామంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని గ్రామస్తులు కోరారు. అన్ని చర్యలు చేపడతామని, పోలీసులు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఆశించిన ఫలితాలు కనిపించకపోతే మళ్లీ ఆందోళన కార్యక్రమం చేపడతామని గ్రామస్తులు పోలీసులకు స్పష్టం చేశారు. గ్రామస్తులు చేపట్టిన రాస్తారోకో తో రోడ్డుకు రెండువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచి పోవడంతో పోలీస్ అధికారులు దగ్గరుండి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

## గ్రామీణ వైద్యుల నిరసన కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యునిపై చెప్పుతో దాడి చేసిన మహిళ

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలో ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆర్ఎంపి, డాక్టర్ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడంటూ ఓ మహిళా డిచ్ పల్లి వైద్యుడిని చెప్పు తో కొట్టిన ఘటన కలకలం రేపింది. తమ సమస్యలు పాటిస్కరించాలంటూ సోమవారం నిజామాబాదు గ్రామీణ ఆర్ఎంపి, పిఎంపి, వైద్యులు నిజామాబాద్ కేంద్రంలో పులంగ్ చౌరస్త నుండి ఎన్టీఆర్, చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్యం అందిస్తున్న, రాత్రిభావళ్లు, సేవలు అందిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలో విఫలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా నిరసన కార్యక్రమములో జరుగుతుండగా ఒక్కసారిగా ఓ మహిళా నిరసన కార్యక్రమంలో చొరబడి డిచచ్ పల్లికి చెందిన అశోక్ కుమార్ అనే ఆర్ఎంపి వద్యుడు పై చెప్పుతో దాడి చేసింది. ఈ సదందర్భంగా మహిళా మాట్లాడుతూ వైద్యం కోసం వెళ్తే సదరు ఆర్ఎంపి, డాక్టర్ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అందుకే సదరు ఆర్ఎంపి డాక్టర్ పై చెప్పుతో దాడికి దిగినట్లు తెలిపారు.




## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ షాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆశిష్ షాంగ్వాన్ యోగా దినోత్సవ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు కామారెడ్డి పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరుగనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పత్రికా విలేకరులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్, ఆర్డిఒ వీణ , డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ , ఆయుష్ నోడల్ ఆఫీసర్ డా. వెంకటేశ్వర్లు, ప్రకృతి వైద్యాధికారి డా. దేవయ్య, ఆయుష్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ ఆకుల శ్రీకాంత్, ఎన్ఎచ్ఎమ్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పద్మజ , యోగా శిక్షకులు లింగమూర్తి తదితర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను అభినందించిన కార్యాలయ సిబ్బంది

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సర్వాన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తంగా చూస్తే కామారెడ్డి జిల్లా లో అత్యధికంగా ప్రజల నుండి భారీ మొత్తంలో రక్తాన్ని సేకరించి ప్రభుత్వ రక్తం నిధికి అందించిన ఏకైక జిల్లా కలెక్టర్ గా ఆశీష్ సర్వాన్ ను ఎన్నుకుని రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు ఇతర అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేనొక్కడినే కాదు మీ అందరి సహకారం వలన సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధనపు కలెక్టర్ వి.విక్టర్,జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ ఇతర అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## కలెక్టరేట్లో మొక్కను నాటిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఐఏఎస్ నేటితో కామారెడ్డి జిల్లాలో బాధ్యతలు చెప్పటి ఒక సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా కలెక్టరేట్ కార్యలయ ఆవరణలో సోమవారం రోజున మొక్కను నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, జిల్లా అధికారులు,%ఒచీ+ూ% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ టెస్టుకు వెళ్తూ...అనంత లోకాలకు

**సూర్య మాక్లూర్**

షుగర్ టెస్టుకు వెళ్తూ అనంత లోకాలకు వెళ్ళిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని దుర్గనగర్ గ్రామానికి చెందిన కొయ్యడ శంకర్ (62)ద్విచక్ర వాహనంపై షుగర్ టెస్టుకు నిజామాబాద్ వెళ్తుండగా మాణిక్ భండర్ శివారులో ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పడం జరిగింది.హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.మృతుని కుమారుడు శివకుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గిరిజ షెట్కార్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య నిజాంసాగర్**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ డాక్టర్ గిరిజ షెట్కార్ ను జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం హైదరాబాదులో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ రామలింగం, జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకోటి జయ ప్రదీప్, పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మండ్లు, జుక్కల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ పటేల్, సూరత్ రెడ్డి, ఎడిగి వినోద్, విట్టల్ పటేల్, భూమా గౌడ్, గంగారెడ్డి, శేఖర్, పండరి పుల్లెల విట్టల్ సురేష్ లతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలనుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## ముంబాజిపేటలో బడిబాట

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్ గ్రామంలో సోమవారం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు శివరాజ్ తెలిపారు.సరస్వతికి మాతకు పూజలు నిర్వహించి గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు బుర్ర రామకృష్ణ గౌడ్,పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బుర్ర జనార్ధన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ నాయకులు హరినాథ్,శర్మ,కమ్మరి బాలయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రచ్చ బండ


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



11 సంవత్సరాల బిజెపి ప్రభుత్వం మోడీ పాలన లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరిస్తూ ఓబీసీ మోర్చా కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ఉప్పు లక్ష్మీపతి ఆధ్వర్యంలో సోమవారం రోజున కామారెడ్డి పట్టణం దేవుని పల్లి మున్నూరు సంఘ భవనం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్ పెరిక మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి మోడీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం గరీబ్ కళ్యాణ్ యోజన విశ్వ కర్మ యోజన, సన్నకారు రైతుల కోసం కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత మోడీ నేతృత్వంలో ని బిజెపి ప్రభుత్వంది అని అలాగే make in India, Digital india వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశ భద్రతకు సంబంధించి భారత్ ను ప్రపంచం లో అగ్రగామిగా నిలిపిన ఘనత మోడీ సుపరిపాలన అని ఆయన వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తోట బాలరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపూ గంగారాం, పట్టణ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, ఓబీసీ నాయకులు %వీఎ% రామచంద్రం,రాజేందర్ రావు, గోపాల్, చిరంజీవి రాజు, బసవ లింగం, సతీశ్ మహేందర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లకు మరమ్మత్తులు చేపట్టాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ ల మరమత్తులకు నిధులు కేటాయించాలని, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో లబ్ధిదారులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో అధికారులకు డబుల్ బెడ్రూమ్ లు మంజూరు చేయాల్సి ఉండగా, ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడంతో లబ్ధిదారులకు అందజేయలేక పోయామని, అనంతరం డబుల్ బెడ్ రూంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎలక్ట్రికల్ సామాగ్రి, పైపులైను, కిటికీలను ధ్వంసం చేశారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నందున నిరుపేదలకు కేటాయించిన 50 డబుల్ బెడ్ రూమ్ లకు మరమ్మత్తులు చేపట్టి వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, సింగిల్ విండో సొసైటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల రాజిరెడ్డి, నాయకులు సరస్వతి ప్రభాకర్, యాదగిరి లబ్ధిదారులు ఉన్నారు

## భూభారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం భూభారతి చట్టా న్ని తీసుకు వచ్చి ందని, భూభారతి ద్వారా దీర్ఘకాలికంగా పెండి ంగ్లో ఉన్న అన్ని భూ సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. సోమ వారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో రెవెన్యూ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సునీత రైతుల నుండి భూ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు కట్టకింది బాపురెడ్డి, నీల ఆంజనేయులు, కిరణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న పోలీసు సిబ్బందికి సన్మానం


**సూర్య,బీర్కూర్.**



బీర్కూరు మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై సీతారామమ్మ మరియు కానిస్టేబుల్ లను పోలీసు సిబ్బంది మరియు ఎస్ఐ రాజశేఖర్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎక్కడికి బదిలీపై వెళ్లిన నిజాయితీగా, నిర్భయంగా విధులు నిర్వహించాలని అప్పుడే పేరు ప్రతిష్టలు వస్తాయని, ఏ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన మంచి పేరు తెచ్చుకునే విధంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నంద, లక్ష్మణ్ స్థానిక సిబ్బంది ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సూర్య రెంజల్**



నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను అందిం చడం జరుగుతుందని కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని నీలా గ్రామా నికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన టువంటి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఆర్థికంగా ఆదుకునేందుకు,అనారోగ్యానికి గురై, చికిత్సకు అయినటువంటి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి,మంజూరైనటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజే శారు. నిరుపేదలను ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహాయ నుండి నిధుల ను మంజూరు చేస్తూ ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గంగా కృష్ణ, బీసీ సెల్ నాయకులు గంగా కిషన్ తదితరులు ఉన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



ఆదివారం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అడిషనల్ కలెక్టర్ సిపి కుటుంబ సభ్యులను తన సొంత వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్సలు చేయించి రక్షించినందుకు, కృతజ్ఞతగా సోమవారం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్నా ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు మద్ది చంద్రకాంత్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకపక్క సేవా కార్యక్రమాలు చేపడుతూ, మరోపక్క జిల్లాలోని అన్ని గ్రంథా లయాలను పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చిన మద్ది చంద్రకాంత్ రెడ్డి సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాల సంఘ సభ్యులు పాల్గొన్నారు

## అనుమతి లేని పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర ంలో ఇటీవల నూతనంగా ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలను ఏర్పాటు చేశారని, ఆ పాఠ శాలకు మండల విద్యాధికారి వెంటనే నోటీసులు జారీ చేయాలని, టిజివిపి నియోజకవర్గ ఇంచార్జ్ సమీర్ ఖాన్ విద్యా అధికారులకు కోరారు. సోమ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా విద్యాసంస్థలను నడిపిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యోగేష్, పట్టణ అధ్యక్షుడు నరేందర్, భాను ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ఇస్కాన్ మందిరానికి 10లక్షల ఆర్థిక సహాయం

**సూర్య -బాన్సువాడ రూరల్.**



కామారెడ్డి పట్టణంలో నిర్మిస్తున్న ఇస్కాన్ మందిరానికి బాన్సువాడ పట్టణానికి చెందిన కంకణాల అరవిందు గుప్త 10లక్షల రూపాయలఆర్థిక సహాయం అందించారు. కామారెడ్డి పట్టణం లోని వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అరవింద్ గుప్తాను ఆర్యవైశ్య సంఘ సభ్యులుఅభినందించారు. ఆధ్యాత్మిక భావాలు బలంగా కలిగిన అరవింద్ గుప్తా దైవ కార్యక్రమాలతో పాటు, ప్రజాయోపకర పనులకు లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారని కొనియాడారు. ప్రణవానంద ప్రభుఅరవింద్ దంపతులను ఘనంగా సత్కరించారు. వారి కుటుంబ సభ్యులకువాసవి మాత దివ్య ఆశీస్సులు, రాధాకృష్ణుని ఆశీస్సులు నిత్యం ఉంటాయని వారు పేర్కొన్నారు.

## కమ్మసంఘం అధ్యక్షుడిగా ఉదయభాస్కర్

**సూర్య -బాన్సువాడరూరల్.**



బాన్సువాడ మండల కమ్మసంఘం అధ్యక్షులుగా కొసరాజు ఉదయ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నాదెండ్ల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా చిలుకూరి మల్లిబాబులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉదయ భాస్కర్ కమ్మ సంఘం అభివృద్ధి కోసం500 గజాల స్థలాన్ని విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. కమ్మ సంఘం అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. సంఘానికి 500 గజాల స్థలం విరాళంగా అందజేసిన ఉదయ భాస్కర్ దంపతులను కమ్మ సంఘ సభ్యులుఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మండలంలోని కమ్మ కులస్తులు పాల్గొన్నారు.

## పనిచేసిన వారికి ఎక్కడైనా గుర్తింపు ఉంటుంది

**-ఎస్సై దేవనపల్లి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




దేవునిపల్లి పీఎస్ పరిధిలో పని చేసినటువంటి ఎస్ఐ అమృనాయక్ ఏఎస్ఐ నర్సింగ రావు, పోలీస్ కానిస్టేబులు దేవిచంద్ విజయ్,శంకర్, పవన్ కుమార్ మరియు wpc రాజేశ్వరి హెూంగార్డ్ , సురేష్లు ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ కావడం జరిగింది దాన్లో భాగం గా దేవునిపల్లి ఎస్సై రాజు మరియు సిబ్బంది కలిసి బదిలీ అయిన వారిని ఘనంగా సన్మానం చేసినట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భ ంగా ఎస్ఐ మాట్లాడుతూ పనిచేసిన వారికి ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని ఎస్పీ గారు చెప్పినట్లు ప్రజలతో మమేకమై ప్రజలకు సేవ చేయడమే పోలీసుల లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే ఉత్తమ విద్యా బోధన

**-మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు తిలకేశ్వరి రఘు**

**సూర్య,బీర్కూర్.**



ప్రభుత్వ కళాశాలలోని ఉత్తమ విద్యా బోధన అందుతుందని మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు రఘు తెలిపాడు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు పలు సందేశాలను తెలియజేశారు స్థానిక పాఠశాలలో ఉత్తమ మార్కులతో పాసైన విద్యార్థులు అందరూ కూడా స్థానిక కళాశాల లోనే అడ్మిషన్ తీసుకొని, కళాశాలని అభివృద్ధి చేసుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు విట్టల్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు క్యాకయ్య ,కళాశాల అధ్యాపకులు చంద్రశేఖర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యాలు

**సూర్య మోర్తాడ్**

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా నూతనంగా రైతు నేస్తం కార్యక్రమం అమలును సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా మోర్తాడ్ మండలం లోని పాలెం, దొన్కల్, రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ని ఏర్పాటు చేశారు. రైతులకు నేరుగా వ్యవసాయానికి సంబందించిన సలహాలు సూచనలు ఇవ్వడానికి, ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించి వారి యొక్క



సందేహాలు నివృత్తి చేసుకోవడానికి రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం రాజేంద్రనగర్ హైదరాబాద్ నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభించారు. అలాగే మోర్తాడ్ రైతువేదిక లో ఇంతకుముందు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫ రెన్స్ యూనిట్ ద్వారా కూడా ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసిర్ శ్రీని వాస్ మండల వ్యవసాయ ఆదికారి హరీష్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, లక్ పతి రైతులు రాములు, మురళి, మహిపాల్, మోత్కూ భూమన్నా, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టంతో భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. సోమవారం రెంజల్ మండలంలోని దూపల్లి రైతు వేదికలో రైతు రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో సుమారు 224 దరఖాస్తులను స్వీకరించినట్లు తాహసిల్దార్ తెలిపారు.రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం ద్వారా సాదా బై నామాలు, కోర్టు కేసులు, గ్రామ కంఠం, ఆబాది వంటి సమస్యలను పరిష్కరించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. భూ సమస్యలను భూ భారతి చట్టం ప్రకారం 60 నుండి 90 రోజుల్లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, రాజు, సీనియర్ అసిస్టెంట్ మన్సూర్,జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, రెవెన్యూ సర్వేరు, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## మంత్రిని కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు

**సూర్య- బాన్సువాడ రూరల్**



రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కి కార్మిక, ఉపాధి కల్పన, మైనింగ్ శాఖ మంత్రివర్యులుగా నియమితులైన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు,శాలువ, జ్ఞాపికతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు జి.చెన్నయ్య, కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గైని రవి, బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షుడు మన్నె చిన్న సాయిలు, బేగరి సాయిలు, మన్నె సురేష్, పోతురాజు సాయిలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి

**.సూర్య.బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొట్టే సాయిలు కు చెందిన గేదె మృతి చెందిందని బాదితుడు వాపోయాడు.రామారావు అనే రైతు కు సంబంధించిన పొలాల్లో ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన తీగలు కిందికి ఉండడంతో కరెంటు షాక్ తగిలి మృతి చెందిందని బాధితుడు తెలిపాడు. సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని అధికారులు స్పందించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆయన తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**సూర్య మాక్లూర్**

మండల పరిధిలోని కొత్తపల్లి శివారులో ద్విచక్ర వాహనదారున్ని,ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనలో నవీపేట్ మండలం జన్నెపల్లి గ్రామానికి చెందిన నూతుల అభిషేక్ (27) చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.మృతుని బావ తోకల సాయిలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## జిల్లా విద్యాశాఖ అధికారికి పుస్తకాన్నిఅందజేసిన గఫూర్ శిక్షక్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రముఖ కవి రచయిత గఫూర్ శిక్షక్ రాసిన సమీక్ష వీక్షణం 2 పుస్తకాన్ని సోమ వారం రోజు డీఈ ఓ కార్యాల యంలో డీఈవో కి అందజేశారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ గతంలో విద్యార్థులకు ఉపయోగపడే మంచి రచనలు చేసిన గఫూర్ శిక్షక్ మరిన్ని మంచి రచనలు చేయాలని కోరారు.గఫూర్ శిక్షక్ రచనలు విద్యార్థు లతో పాటు యువకులకు మంచి సందేశాన్ని ఇస్తాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయకర్త వేణు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**-మాజీ ఎమ్మెల్యే**


**సూర్య- బిక్కనూర్**



రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి, పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సూచించారు. పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సోమవారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జ్ఞాన ప్రకాష్ రెడ్డి, రవీందర్, రాజు, రమేష్ తదితరులు ఉన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

**- ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి**



**సూర్య, నాగిరెడ్డిపేట్**

మండలంలోని బంజారా తండా సమీపంలో గల వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ నరేష్ చెల్లెలు నవనీత వివాహ వేడుకలకు మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య, జయరాజ్,నాయకులు వెంకట్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,వంశీకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,దివిటీ కిష్టయ్య, బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ కళాశాలలో 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

**సూర్య, నాగిరెడ్డి పేట్**

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలలో మండల కేంద్రం గోపాల్ పేట్ తెలంగాణ ఆదర్శ జూనియర్ కళాశాలలో 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆరేటి రాంప్రసాద్ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలలో 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలలో 56 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 35 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయగా, 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు. తెలంగాణ ఆదర్శ కళాశాలలో సప్లిమెంటరీ పరీక్షలలో చిరునులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు, విద్యార్థులు భవిష్యత్తులో కూడా బాగా చదివి పరీక్షలలో విజయం సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి సోమవారం పరామర్శించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అస్వస్థతకు గురై సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది ఆరోగ్యంతో ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో, పార్టీ శ్రేణుల ప్రార్ధనలకు పూర్తి ఆరోగ్యంగా ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడిపాక వెంకటేశం, సామల భరత్ కుమార్ ఉన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయాలి

**సూర్య నిజాంసాగర్**



బంజపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో బంజపల్లి గ్రామస్తులు నిజాంసా గర్ తహసిల్దార్ బిక్షపతి కి వినతి పత్రం సమర్పించారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం గత మూడు సంవత్సరాల నుండి కొనసాగుతుందని ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, గ్రామస్తులు అనీస్, గాండ్ల రమేష్, రాము రాథోడ్, పసుల రాములు, జమీల్, ప్రశాంత్ గౌడ్,లు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసినట్లు లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ తెలిపారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం సోమవారం మండలంలోని పోల్కంపేట్, మోతె,శెట్పల్లి సంగారెడ్డి,సజ్జన్పల్లి,శెట్పల్లి,ముస్తపూర్,గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు 16 లక్షల 1 వెయ్యి 856 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు ఎల్లయ్య,లింగంపేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరాం, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

